

'ప్రజాశక్తి' వార్తకు అధికారుల స్పందన

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని సిరిపల్లి, నేదునూరు, అయినవిల్లి, విలస గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలు బుధవారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు.నీట మునిగిన పంట పొలాలను పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు మండల వ్యవసాయ అధికారి వై.శోభ, మండల అధికారులు గురువారం పరిశీలించారు. పొలాలు ముంపు బారిన పడకుండా మురుగునీరు దిగకు దిగే విధంగా జెసిబి సహాయంతో చర్యలు చేపట్టారు.



నీరుదిగువకు వెళ్లేందుకు జెసిబితో చర్యలుచేపట్టిన దృశ్యం

ఉగ్ర గోదావరి

- గంట గంటకూ పెరుగుతున్న వరద
- ఆందోళనలో లంక గ్రామాల ప్రజలు



సఖినేటిపల్లి లంక కాజ్ వే పై ప్రమాదకరంగా వరద నీరు

ప్రజాశక్తి-యంత్రాంగం

గోదావరికి వరద ఉధృతి పెరగడంతో గురువారం ఉగ్రరూపం దాల్చింది. దీంతో జిల్లా లంక గ్రామాలు ఆందోళన చెందుతున్నాయి. వరద ప్రభావం ఎలా ఉంటుందోనని భయబ్రాంతులకుగురువుతున్నారు. భయంగుప్పెట్లో కాలం వెళ్లదీస్తున్నారు. **రాజోలు** వశిష్ఠ గోదావరికి వరద ప్రభావం మళ్లీ పెరిగింది. భద్రాచలం వద్ద నీటిమట్టం 45 అడుగులు దాటడంతో బుధవారం 10 లక్షల క్యూసెక్కులకు పైగా కిందికి వదిలారు. ధవళేశ్వరం మీదుగా వరద నీరు దిగువకు రావడంతో గోదావరి ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోంది. శుక్రవారం మరింత పెరిగే అవకాశం ఉందని నది పరీవాహక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లంక గ్రామాల్లోకి పూర్తిగా వరద నీరు చేరకపోయినా ఇప్పటికే లంక గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. వీటితో పాటు ఉభయ గోదావరి జిల్లాల సఖినేటిపల్లి- నరసాపురం రేవు లోకి వరద నీరు పోటెత్తడంతో పంటు ప్రయాణం నిలిపివేశారు. **రామచంద్రపురం** గోదావరి నదికి వరద నీరు ప్రవాహ వేగం పెరగడంతో గురువారం సాయంత్రానికి మరింత ఉగ్రరూపం దాల్చింది. గంట గంటకు వరద గోదావరి పెరుగుతూ నిండుకుండలా ప్రవహిస్తోంది. ఇప్పటికే లంకల్లోని పంటలు నీట మునగగా తీర ప్రాంతాల్లో గల లంక గ్రామాలు ఐలాండ్ గ్రామమైన శేరిలంక గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటు భయంతో ఏ క్షణం ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. కోటిపల్లి ప్రయాణికులు రేవు వద్ద గల స్నాన ఘట్టాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. **రావులపాలెం** గోదావరికి వరద ఉధృతికారణంగా లంకలు, లంక పొలాలు నీట మును గుతున్నాయి. దీంతో పశుసంవర్ధక శాఖ అధికారులు నేరుగా లంక ప్రాంతాల్లో పర్యటించి పశువులను మెట్ట ప్రాంతాలకు తరలించుకోవాలని రైతులకు సూచిస్తున్నారు. మెట్ట ప్రాంతాల్లో పొలాలు లేని రైతులు ఏటిగట్ల పైకి పశువులను తరలించుకుంటున్నారు. **ఆలమూరు** గోదారమ్మ వరద నీటితో ఉగ్రరూపం దాల్చింది. లంక భూములను ముంచెత్తుతోంది. ఈ క్రమంలో మూలస్థానం నుంచి తోకలంక వెళ్లే రహదారిపై వరదనీరు రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి నదికి వరద ముంపు అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రావులపాలెం సిఐ ఎన్.రజినికుమార్, ఆలమూరుఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపారు. జొన్నాడ, మూలస్థాన అగ్రహారం, బడుగువానిలంక వరద ప్రభావిత ప్రాంతాలను వారు పరిశీలించారు. గోదావరికి పెరుగుతుండటంతో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలమూరు తహశీల్దార్ ఐపి.శెట్టి, ఎంపిడిఒ జాన్ లింకన్ అన్నారు. వరద పరివాహక ప్రాంతాలను వారు పరిశీలించారు. **అయినవిల్లి** భారీ వర్షాలకు ఉధృతంగా గోదావరికి వరద పోటెత్తడంతో అయినవిల్లిలంక కాజ్వే నీట మునిగింది. దీంతో అయినవిలంక, వీరవెల్లిపాలెం, అద్దంకి వారి లంక వెళ్లే గ్రామాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను పి. గన్నవరం నియోజకవర్గం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పరిశీలించి ప్రజలకు ఎటువంటి అసౌకర్య ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. **అమలాపురం** జిల్లాలోని అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బోడసకుర్రు పల్లిపాలెం రేవు వద్ద గోదావరి వరద ప్రస్తుత పరిస్థితి ఎంపిటిసి సభ్యురాలు బి.పద్మ, మండల స్థాయి అధికారులు ఎంపిడిఒ కష్ణమోహన్, తహశీల్దార్ ప్రసాద్ తదితరులు కలిసి పరిశీలించడమైనది. **మామిడికుదురు** జిల్లాలో వైనతేయ వశిష్ట గౌతమి వద్ద గౌతమి నదీపాయలలో వరద పోటు పెరుగుతూ ఉండడంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు పెదపట్నం లంక ,బీ దొడ్డవరం అప్పనపల్లి వెళ్లే రహదారిలో వరదనీరు చేరడంతో ఇరువైపులా కర్రలు పాతి రక్షణ ఏర్పాటు చేశారు. కనకాయ లంక వద్ద కాజ్వే ఆరు రోజుల నుంచి ముంపులోనే ఉంది. బూరుగులంక, జి.పెదపూడిలంక, ఉడిమూడి లంక అరిగెల వారి పేట గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.**కపిలేశ్వరపురం** మండలంలోని లంక గ్రామాలైన అద్దంకివార్లంక, పల్లపులంక, నారాయణలంక, కేదార్లంక, వీధి వారి లంక గ్రామాల్లో వరద ప్రాంతాలను అధికారులు పరిశీలించారు.



కోటిపల్లి రేవు వద్ద గోదావరి వరద ఉధృతి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వరద ఉధృతి దష్ట్యా కోనసీమ జిల్లాలో నది తీర ప్రాంతాల్లో ఉన్న ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలకు ప్రాధాన్యత

వరద ప్రభావిత నదీ తీర గ్రామాలలో వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర అన్నారు. పి.గన్నవరం మండలం పెదపూడి లంక, ఉడిమూడి లంక,బూరుగులంక, గ్రామాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను గురువారం ఆయన సందర్శించారు



బి.దొడ్డవరంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా



వరద నీటి ప్రవాహంతో నీట మునిగిన రాజోలు పార్క్



అయినవిల్లి లంక కాజ్‌వేపైకి చేరిన వరద నీరు



మూలస్థానం లంక వద్ద స్థానికులతో మాట్లాడుతున్నరావులపాలెం సిఐ

వరద పరిస్థితిపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్లో జిల్లాస్థాయి అధికారులతో తుఫాన్లు, వరద పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు జిల్లాలో లోతట్టు లంక గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని, అధికారులు ఇప్పటి నుండే ముంపు బాధితుల తరలింపు పునరావాస కేంద్రాలు సంసిద్ధం చేసేందుకు సన్న ద్ధంగా ఉండాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. గోదావరి తీర ప్రాంత గ్రామాలలో ప్రతి గ్రామంలో 2000 ఇసుక బస్తాలను ముందుగా సిద్ధం చేసుకుని ఉంటూ ఏటిగట్టు బలహీనంగా ఉన్నచోట్ల వేయాల్సి ఉంటుందని సూచించారు. కుకింగ్ కేంద్రాలకు ముందుగా గ్యాస్ సిలిండర్లు, వంట సామగ్రి, నిత్యావసరాలు, కూరగాయలు నూనెలు, తాగునీటి క్యాన్లు సిద్ధం చేసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. పునరావాస కేంద్రాల వద్ద నియమించిన సిబ్బంది లంక గ్రామాలలో సహాయక చర్యల కు నియమించిన సిబ్బంది స్థానికం గా వరద ముప్పు తగ్గేవరకు ఉండాలని ఆయన సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు లంక గ్రామాలలో 104 సంచార వైద్య సేవలు నిత్యం కొనసాగేలా చర్యలు చేపట్టాలని సీజనల్ వ్యాధులు సాధారణ వ్యాధులు మందులు అందుబాటులో ఉంచుకోవాలని అదేవిధంగా పాముకాటుకు సంబంధించిన ఇంజక్షన్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

అనంతరం మత్స్య శాఖ ఆధ్వర్యంలో సీఫుడ్ ఫెస్టివల్ పోస్టర్ గోడ పత్రికను ఆవిష్కరించి ఈనెల 28, 29, 30 తేదీల్లో ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ సిహెచ్. సత్తిబాబు, జల వనరుల శాఖ ఎస్ఇ శ్రీనివాస రావు, ఆర్‌డిఒలు కమిటీ వసంతరాయుడు, మత్స్యశాఖ జెడి షేక్ లాల్ మహమ్మద తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే పరిశీలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండంలోని విలసవిల్లి, భీమనపల్లి గ్రామాలలో జరుగుతున్న ఇంటింటా ఓటర్ల సర్వేను గురువారం తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి పరిశీలించారు. ఓటర్ల నమోదు ఫారం-6, ఫారం-8 లతోపాటు మరణించిన వారు, శాశ్వతంగా ఊరు వదిలి వెళ్లిన వారు తదితర వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని బిఎల్ఒలను ఆదేశించారు.భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఓటర్ల సర్వేలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాలంటీర్లకు అనుమతి లేదన్నారు.



రాజీనామాను సమర్పిస్తున్న కౌన్సిలర్ వెంకటలక్ష్మి

ఆరో వార్డు కౌన్సిలర్ రాజీనామ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణానికి చెందిన ఆరో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మేడిశెట్టి వెంకటలక్ష్మి తన పదవికి రాజీనామా చేశారు. గురువారం ఆమె తన రాజీనామా పత్రాన్ని కమిషనర్ శ్రీకాంత్ రెడ్డికి అందజేశారు. శుక్రవారం కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన సమయంలో మేడిశెట్టి వెంకటలక్ష్మి ఈ నిర్ణయం తీసుకోవడంపై చర్చ కొనసాగుతోంది. వైసిపికి చెందిన మేడిశెట్టి శేషారావు, మేడిశెటి వెంకటలక్ష్మి పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో ఆమె ఏకగ్రీవంగా వైసిపి తరపున గెలిచింది. దీంతో మున్సిపల్ ఛైర్మన్ పదవిని వారు ఆశించారు. స్థానిక మంత్రి వేణు ప్రస్తుత ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవికి, మేడిశెట్టి వెంకటలక్ష్మికి ఉభయ మార్గంగా చేరో రెండున్నర ఏళ్ల ఛైర్మన్ పదవి ఇస్తానని అప్పట్లో ఒప్పందం కుదుర్చు కున్నారు. సమయం పూర్తయిన తమకు పదవి దక్కకపోవడంతో జూన్‌లో తన రాజీనామాను మేడిశెట్టి వెంకటలక్ష్మి పోస్ట్‌లో సమర్పించారు. అయితే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆ రాజీనామాను ఆమోదించ లేదు. దీనితో మళ్లీ 28న సమావేశానికి ముందే తన రాజీనామాను కమిషనర్ కు అందజేశారు. దీంతోపాటుగా తాను వైసిపి సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.

మాణిపూర్ అఘాయిత్యాలపై కేంద్రం స్పందించాలి

సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-అమలాపురం

మణిపూర్‌లో ఆదివాసి మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను, హింసను అరికట్టేందుకు కేంద్రం తక్షణం స్పందించాలని అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు డిమాండ్‌చేశారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుంచి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు, సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీగా నినాదాలు చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిచారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తక్షణం మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. మణిపూర్ అల్లర్లకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బేబీ గంగా రత్నం మాట్లాడుతూ అల్లర్లకు పాల్పడే అరాచకశక్తులపై కఠిన చర్యలు తీసుకుని —మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సిఐటియు కార్య దర్శి జి.అమూల్య, జి.బేబీ గంగరత్నం, ఎం.విజయ, కె.రత్నకుమారి, ఎ.కనకదుర్గ, పి.త్రివేణి, ఎం. మణికుమారి, దైవ కప నిరసనలో పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి వెంటనే ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలి అంటూ గురువారం జిల్లాలో ఐద్వా ఆధ్వర్యంలో అమలాపురం పరంజ్యోతి కాలేజీ విద్యార్థులతో నిరసన తెలియజేశారు. సందర్భంగా జిల్లా కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న హింసపై మహిళల పోరు యాత్రను జయప్రదం చేయాలని, ప్రజలందరూ ఇందులో భాగస్వాములు కావాలంటూ మహిళలకు రక్షణ కల్పించాలని అందరూ చేయి చేయి కలుపుదాం అంటూ ఈ జాతను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. భువనేశ్వరి, టీ .ప్రమీల, విజయ, నాగ దుర్గ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మణిపూర్ రాష్ట్రంలో ప్రజల పై మారణకాండ ను తక్షణమే ఆపాలని, మణిపూర్ హింసకు బాధ్యత వహిస్తూ దేశ ప్రధాని మోడీ రాజీనామా చేయాలని పిడిఎస్‌యు, ఎఐకెఎంఎస్, పి వై ఎల్, దళిత ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు వెంటపల్లి భీమా శంకర్, పిడిఎస్ యూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధూ, పి వై ఎల్ జిల్లా నాయకులు అంబటి కష్ణ, రేవు నాగేశ్వరరావు, గుబ్బల శ్రీను, బిఎస్‌పి నాయకులు కె. కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

31న శాంతి ర్యాలీ

రాజోలు మణిపూర్‌లో అమానవీయ ఘటనలకు నిరసనగా జూలై 31న సఖినేటిపల్లి నుంచి మల్కీపురం వరకూ క్రైస్తవులు నిర్వహించే శాంతి ర్యాలీలో దళిత సంఘాల నాయకులందరూ పాల్గొవాలని దళిత నాయకులు పిలుపునిచ్చారు. గురువారం రాజోలు మండల దళిత సంఘాల ఐక్య వేదిక తరుపున దళిత నాయకుల చింతలపల్లి, కూనవరం, ములికిపల్లి, కాట్రేనుపాడు గ్రామాల్లో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జై భీం విజ్ఞాన సంఘం అధ్యక్షులు బత్తుల సరస్వతీ రావు, దళిత సంఘాల నాయకులు కొంబత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



అమలాపురంలో ఐద్వా ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థుల నిరసన



అప్పనపల్లిలో వైద్య శిబిరం

వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాల ఏర్పాటు

ప్రజాశక్తి-మామిడికుదురు

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారికి అవసరమైన వైద్య పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నట్లు నగరం పిహెచ్‌సి వైద్యాధికారులు స్వర్ణలత, ప్రశాంత్ కుమార్ అన్నారు. ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా వరద ప్రభావిత ప్రాంతమైన అప్పనపల్లి లో ఉచ్చల వారి పేట, మరియు బాల బాలాజీ దేవస్థానం స్నాన ఘట్టంవద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. వరద తీవ్రత తగ్గే వరకు వైద్యశిబిరాలు కొనసాగి స్తామన్నారు.

సచివాలయ వ్యవస్థతో అందుబాటులోకి పలు సేవలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం.

సచివాలయాల వ్యవస్థ ద్వారా, ప్రజలకు పలు సేవలు అందుబాటులో కి వచ్చాయని ఎంఎల్ఎ తోట త్రిమూర్తులు అన్నారు. గురువారం కేదార్లంక పంచాయతీ సమీపంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రహదారిని ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వీధి వెంకటరెడ్డిఅ ధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట పాల్గొని ప్రసంగించారు. పాల్గొన్నారు.

'రైతు భరోసా'కు ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-ఆలమూరు

అర్హత గల వారు రైతు భరోసా లబ్ధి పొందాలంటే ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బోసు బాబు అన్నారు. స్థానిక సబ్ డివిజన్ పరిధిలోనిజొన్నాడలో రైతు భరోసా కేంద్రం నందు సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు అధ్యక్షతన సహాయ వ్యవసాయ సంచాలకులు కాకి నాగేశ్వరావు, రాజశేఖర్‌లతో కలసి గురువారం ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ముందుగా ప్రధాన మంత్రి కిసాన్ భరోసా 14 విడత ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వారు వీక్షించారు. ఈ సందర్భంగా డిఎవో మాట్లాడుతూ రైతులకు కేంద్ర ప్రభుత్వం 14 విడతగా రూ.2వేలు అర్హులైన ప్రతి రైతు ఖాతాలో జమచేస్తున్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన రైతులు ఇంకా ఎవరైనా పిఎం కిసాన్ ఇకెవైసి పూర్తి చేయలేనట్లైతే తప్పని సరిగా పూర్తి చేసి లబ్ది పొందాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఎస్.లక్ష్మి లావణ్య, మురళి, పవన్ కుమార్, ఉప సర్పంచ్ నాద్రా నాగమోహనరెడ్డి, సొసైటీ అధ్యక్షులు తాడి మెహర్ ఆదిత్య రెడ్డి, రైతులు పాల్గొన్నారు. **మండపేట** జిల్లా వ్యాప్తంగా 78952 ఎకరాలలో వరినాట్లు పడినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఒ.బోసుబాబు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆలమూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1,74,271ఎకరాలలో వరినాట్లు వేయాల్సి వుండగా ఇప్పటి వరకూ 78,952 ఎకరాల్లో వరినాట్లు వేసారన్నారు. 7,319 ఎకరాల్లో నారుమడి వేయాల్సి వుండగా 6,146 ఎకరాల్లో 85శాతం నారుమడి వేశారన్నారు.

యువసేన అధ్యక్షునిగా దుర్గాప్రసాద్ మాదిగ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్



శివ దుర్గాప్రసాద్

గున్నేపల్లి అగ్రహారానికి చెందిన ముమ్మిడివరపు శివ దుర్గ ప్రసాద్ మాదిగ తనను మాదిగ రాజకీయ పోరాట సమితి అమలాపురం యువసేన అధ్యక్షు నిగా నియమించినట్లు గురువారం తెలిపారు.మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మాదిగ ఆదేశాల మేరకు ఎపి రాష్ట్ర ఇంచార్జ్ కంబాల ప్రదీప్ మాదిగ, యువసేన రాష్ట్ర ఇంచార్జ్ బొమ్మి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో తన సామాజిక వర్గంతో పాటు ఉప కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని దుర్గాప్రసాద్ మాదిగ అన్నారు.

'అబ్దుల్ కలామ్'కు ఘన నివాళి

ప్రజాశక్తి-మండపేట

స్థానిక విజయలక్ష్మి నగర్ లోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో మాజీ రాష్ట్రపతి కలామ్ వర్ధంతిని ట్రస్ట్ ఛైర్మన్ షేక్ మౌలానా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడతున్నామన్నారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో ట్రస్ట్ సభ్యులతో పాటు పలువురు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా 95వ సారి రక్తదానం చేసిన షేక్ వలిని సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ షేక్ ఇబ్రహీం, మేనేజింగ్ ట్రస్టీలు అతీఖ్, షేక్ చిన్న బదుల్లా, షేక్ మౌలాలి, షేక్ బాషా, ఎండి రెహ్మాన్ , ట్రస్టు ఇమామ్ ముఫ్తీ ముహమ్మద్ ఫరూఖ్, మస్జిద్ అఖ్సా, ట్రస్టు సభ్యులు షేక్ అజ్వర్, ఎండి రబ్బానీ, షేక్ ఖాజా, ఎండి నూరుల్లా, సల్మాన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** రామచంద్రపురంలో అబ్దుల్ కలామ్ సేవాదళ్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమారి , అబ్దుల్ కలామ్ సేవాదళ్ ప్రెసిడెంట్ బాబ్జి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ నాయకులు రాము, సిపిఎం నాయకులు నూకల బలరాం మాట్లాడుతూ కలాం సామాన్యుడిగా పుట్టి అంతులేని శిఖరాలను అవలీలగా అందుకున్న అసమాన్యుడని అన్నారు. కార్యక్రమంలో విజయ, అప్పారావు, అభి, నారాయణ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. **కొత్తపేట** విద్యా బాల మందిర్ హైస్కూల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలామ్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ ఆర్. అనురాధ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మండపేటలో కలామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



కొత్తపేట విద్యాబాలమంది హైస్కూల్లో కలామ్ వర్ధంతి



రామచంద్రపురంలో కలామ్ చిత్రపటం వద్ద నివాళులు

ఫార్మెటివ్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

ప్రజాశక్తి-మండపేట


వచ్చే నెల ఒకటో తేదీ నుంచి నిర్వహించనున్న ఫార్మేటివ్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం చేయాలని సమగ్ర శిక్ష ఎఎంఒ పి.రాంబాబు సూచించారు. గురువారం పట్టణంలోని గౌతమి మునిసిపల్ ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరంలో నాలుగు ఫార్మేటివ్, 2 సమ్మేటివ్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అందులో భాగంగా మొదటి ఫార్మేటివ్ పరీక్షలను ఈ నెల ఒకటో తేదీ నుంచి నిర్వహించే విధంగా ఎస్‌సిఇఆర్‌టి అధికారులు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేశారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు తప్పనిసరిగా ఫార్మేటివ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. అంతకుముందుగా అయన పాఠశాలలోని 1-5 తరగతుల విద్యార్థుల విద్యా స్థాయిని పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు జగనన్న గోరుముద్ద లో భాగంగా అందించే మధ్యాహ్న భోజనాన్ని రుచిగా, పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని హెచ్ఎం ప్రసన్నకు సూచించారు. అకడమిక్ క్యాలెండర్‌ను ప్రతి ఉపాధ్యాయుడు అనుసరించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండలంలో ట్రీ ట్రిమ్మింగ్ మరియు విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవి కుమార్ గురువారం పేర్కొన్నారు. మండలం లోని కాట్రేనికోన, నడవపల్లి , గద్దెనపల్లి, కొప్పికుంట, దొంతుకుర్రు, పండిపల్లం, కందికుప్ప, పల్లంకుర్రు గ్రామాలకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు



చెల్లా చెదురుగా పడిన క్షతగాత్రులు

రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగి వద్ద జాతీయ రహదారి 216 పై గురువారం మధ్యాహ్నం దుర్గా వాస్తు నిలయం సమీపంలో రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తి మతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాకినాడ నుంచి యానాం వైపు, యానాం నుంచి కాకినాడ వైపు వస్తున్న రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైకులపై ఉన్న నలుగురు వ్యక్తులు రోడ్డుపై చెల్లా చెదురుగా పడిపోయారు. ఈ సంఘటనలో కాకినాడ ఏటిమొగ తూర్పు పేట హనుమాన్ పేట ప్రాంతానికి చెందిన మల్లాడి సత్తిబాబు (36) మరణించినట్లు తెలిపారు. సత్తిబాబుకు భార్య, రెండేళ్ల కుమార్తె ఉన్నారు. కర్రి ధనశేఖర్ అనే యువకుడికి తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను పోలీసులు 108 లో కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. కోరంగి ఎస్.ఐ.పి.శ్రీనివాస్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం మురారి గ్రామంలో రేవతి అనుమాన స్థితిలో అదృశ్యమైనట్లు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన లలిత దేవి మురారి గ్రామంలోని హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతోంది. ఆమెను అదే గ్రామానికి చెందిన భువనగిరి కిరణ్ కుమార్ ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి ఆమెను బ్లాక్ మెయిల్ చేసి తీసుకుని వెళ్లిపోయినట్లు ఆమె తల్లి వీరవేణి ఇచ్చిన ఫిర్యాదుపై ఎఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సారా బట్టీపై ఎక్సైజ్ అధికారుల దాడి

ప్రజాశక్తి-గోపాలపురం

225 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి, 2800 లీటర్ల పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ డి.సుధా తెలిపారు. బీమోలు గ్రామంలో నాటు సారా బట్టీపై దాడి చేసినట్లు తెలిపారు. నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కొవ్వూరు కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐలు పి.సుధీర్, ఎం.రామ శేషయ్య, విఠల్ సూర్యారావు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫైలేరియా నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఫైలేరియా నివారణకు కృషి చేస్తున్నట్లు ఫైలేరియా కేంద్రం హెల్త్ ఇన్‌స్పెక్టర్ కె.వీరబాబు తెలిపారు. గురువారం స్థానిక ఫైలేరియా కేంద్రంలో రోగులకు ఆయన ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం వివిధ గ్రామాల నుంచి సుమారు 100 మంది ఫైలేరియా రోగులు ఈ కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారన్నారు. ఐటీఐ స్థానిక కంకర్లపేటలో ఫైలేరియా నిర్మూలనకు సంబంధించి రక్త పరీక్షలు నిర్వహించగా ఫైలేరియా కేసులు నమోదు కాలేదన్నారు. ప్రస్తుత వాతావరణంలో డెంగ్యూ రోగులు పెరిగే అవకాశం ఉన్నందున దోమల నివారణకు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జీవన్ కుమార్ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు ప్రారంభించారన్నారు. ప్రతి నెలా మొదటి వారంలో మూడు రోజులు పాటు వెనుకబడిన ప్రాంతాలలో బోదవ్యాధి గుర్తింపునకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. బోద వ్యాధి నివారకు అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్పొరేట్లకు భూముల అప్పగింత అన్యాయం

ప్రజాశక్తి - రౌతులపూడి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం అన్యాయమని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు బుగత బంగార్రాజు అన్నారు. గురువారం రౌతులపూడి పద్మనాభ కమిటీ హాల్లో భూమి సమస్య ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. దేశంలో భూ సంస్కరణలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు లేక పెట్టిన పెట్టుబడులు రాక నష్టపోతున్నారని తెలిపారు. వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో ల్యాండ్ సీలింగ్ భూముల గురించి మాట్లాడటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నారాయణమూర్తి, సింహాచలం, రత్నం, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

కాలేజీ హాస్టల్‌కు ఫ్యాన్లు అందజేత

ప్రజాశక్తి-పిఠాపురం

ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా బిసి వెల్ఫేర్ కాలేజ్ హాస్టల్‌కు గురువారం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఐదు సీలింగ్ ఫ్యాన్లను హాస్టల్ వార్డెన్ వై.కమలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ ఆలీషా, మెహబూబ్ పాషా, హుస్సేన్ షా పీఠం కన్వీనర్ శ్రీ పేరూరి సూరిబాబు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ

టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో బస్సులో ప్రయాణించే వారికి టిడిపి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500 ఇవ్వడం మహిళలకు ఎంతో మనోధైర్యం కలిగిస్తుందన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంటిలో ఎంతమంది చదువుకుంటే అందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15 వేల ఇవ్వడం వల్ల తల్లిదండ్రులపై భారం తగ్గి ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్ ఉంటుందని సంకర పావని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అనేక మార్లు పెరిగిన బస్సు ఛార్జీలు సాధారణ మహిళలకు పెనుభారంగా మారిన తరుణంలో ఉచిత బస్సు ప్రయాణం పథకం మహిళలకు ఎంతో ఊరట కలిగిస్తుందన్నారు.



కరపత్రాలు పంచుతున్న పావని



ధర్నా చేస్తున్న ఉద్యోగులు

సమస్యలపై విద్యుత్ ఉద్యోగుల నిరసన


ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తమ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ ఉద్యోగులు ఎపిఈపిడిసిఎల్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. వచ్చే నెల 10 నుంచి సమ్మెకు దిగుతామని ఉద్యోగుల జెఎసి చైర్మన్ వి.బాల కుమార్ పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఉద్యోగులు, కార్మికులు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అనేక మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎన్.ఆదినారాయణరావు, వై శ్రీనివాసరావు, జివిఎల్.శ్రీనివాస్, ఎల్.గంగాధరరావు, జి.శ్రీనివాస్, అప్పారావు పాల్గొన్నారు.

ఆదిత్యలో హోమియో మందుల పంపిణీ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ క్యాంపస్‌లో శారదా రామకృష్ణ సమితి సభ్యులు గురువారం హోమియో మందులు పంపిణీ చేశారు. కంటి కలకల నివారణకు వీటిని పంపిణీ చేశారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, సమితి గౌరవ సభ్యుడు డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, సభ్యులు పెనుమల్లు సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ గిరి ప్రసాద్, జి.ప్రకాశరావు, బొద్దు చిట్టిబాబు, జి.వెంకటేష్, టి.శ్రీనివాస్, ఎన్.ప్రసాద్, ఎ.నాగదేవి, ముంగి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న సభ్యులు

విద్యా విధానం-2020 ద్వారా సత్ఫలితాలు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన 2020 విద్యా విధానం ద్వారా ఈ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చి విద్యార్థులు మరింత నాణ్యమైన విద్యను అందుకుంటున్నారని కాకినాడ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ బొంతా శేఖర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మూడో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా విద్య సులభంగా, సరళతరంగా పొందేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ముఖ్యంగా ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు వివిధ విధాలుగా విద్యను విభజించి పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే సమాన పొందుతూ తీర్చదానికి ఈ విధానం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంతకుముందు ఉన్న పది ప్లస్ టు విధానాన్ని ఐదు భాగాలుగా విభజించి ఈ విద్యను అందిస్తున్నామని శేఖర్ తెలిపారు. అందులో భాగంగా ఒకటి నుంచి రెండో క్లాస్ వరకు ఫౌండేషన్ స్టేజ్, మూడు నాలుగు ఐదు తరగతులకు ప్రిపరేషన్ స్టేజి, 6, 7, 8 తరగతులకు మిడిల్ స్టేజ్ అని ఆ తర్వాత 9, 10, 11, 12 క్లాసులకు సెకండరీ స్టేజిగా విభజించి పాఠ్యాంశాలు నేర్పుతున్నామని తెలిపారు. నాలుగు సంవత్సరాల డిగ్రీ కాలపరిమితి, ఒక సంవత్సరం పీజీ విద్య ఈ కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆదిరెడ్డి రాజు, ఎంఇఒ ఎన్.ఎస్‌.దాసు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి అగస్టిన్ పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం పాఠశాల ఆవరణలో బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది మొక్కలు నాటారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

యానాం వార్తలు

ఎంఎల్‌ఎను కలిసిన మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి -యానాం

యానాం నూతన మున్సిపల్ కమిషనర్ ఆర్.అరుణ్ ప్రకాశం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించారు. అనంతరం మున్సిపాలిటీకి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నూతన కమిషనర్ అరుణ్ ప్రకాశంకు ఘన స్వాగతం పలికారు.

మణిపూర్ ఘటనపై నిరసనలు

ప్రజాశక్తి - యానాం

మణిపూర్ మహిళలపై జరుగుతున్న దారుణమైన హింసలపై మోడీ మౌనం వహించడాన్ని నిరసిస్తూ స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద రాజ్యాంగ పరిరక్షణ వేదిక, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కొవ్వొత్తులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గుడే దుర్గాప్రసాద్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ దాట్ల దేవదానం రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ.సత్యనారాయణ, గిడ్డి భైరమూర్తి, సాపే దుర్గారావు, కె.సత్యనారాయణ, టి.శ్రీనివాసరావు, జి.ప్రఫుల్లుడు, రాజేంద్రప్రసాద్, అన్నెం శీనుబాబు, సలాది నాగబాబు, పెయ్యల వెంకటేశ్వరరావు, యడాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, యానాం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రధాన రహదారుల గుండా ర్యాలీని కొనసాగించారు. అనంతరం మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

యుడిసి పరీక్షల్లో 10 మంది ఉత్తీర్ణత

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పాలనాసంస్కరణల విభాగం నిర్వహించిన యుడిసి పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. మొత్తం 116 పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షల్లో యానాం నుంచి రికార్డు స్థాయిలో 10 మంది ఉత్తీర్ణత సాధించారు. యానాంలో వివిధశాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న కనకాల, పేరాబత్తు వీరబాబు, మొహమ్మద్ షారుక్, రాజు దేవన, నక్కా చైతన్య, సాయికృష్ణ బందకవి, దంగుడుబియ్యం వీర నాగలక్ష్మి, సాయి సీత సలాది, యువ సుబ్రహ్మణ్య మహేష్ ఆచంట, అరుణ ఎస్టాతే ఎంపికయ్యారని ఎగ్జామినేషన్ కంట్రోలర్ ఎల్.కుమార్ ప్రకటించారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఎంఎల్‌ఎ అశోక్ శుభాకాంక్షలు తెలిపారు. కోచింగ్ అందించిన శ్రీనివాస కోచింగ్ సెంటర్ యాజమాన్యాన్ని అభినందించారు.

పిహెచ్‌సికి వైద్య పరికరాల అందజేత

ప్రజాశక్తి-అన్నవరం, తొండంగి

మండలంలోని ఎవి.నగరం పిహెచ్‌సికి అరబిందో ఫార్మా ఫౌండేషన్ గురువారం వైద్య పరికరాలు అందించింది. తమ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.లక్ష 50 వేల విలువైన వైద్య పరికరాలు సర్జికల్ బీన్స్, ఇన్‌స్ట్రుమెంట్ ట్రాలీలు, ఐవీ స్టాండ్ లైట్, ఓటోస్కోప్ లాంటి వైద్యపరికరాలు ఆసుపత్రి వైద్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో తుని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొయ్యా మురళి, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భారతి, డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు. వైద్యపరికరాలు అందించిన అరబిందో ఫౌండేషన్ డైరెక్టర్ నిత్యానంద రెడ్డి, పి.శరత్ చంద్రారెడ్డికి కొయ్య మురళి కృతజ్ఞతలు తెలిపారు.

విప్లవకారిణి కల్పనా దత్త

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

స్వాతంత్ర ఉద్యమంలో మహిళా విప్లవకారుల్లో అగ్రగామిగా కల్పనా దత్త గుర్తింపబడ్డారని గ్రంథాలయ విజ్ఞాన అధికారి దంతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో కల్పనా దత్ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1913 జూలై 27న జన్మించిన కల్పనా దత్త స్వాతంత్ర ఉద్యమ సమయంలో ఇండియన్ రిపబ్లిక్ ఆర్మీలో చేరి విప్లవకారిణిగా చురుకుగా పాల్గొన్నారన్నారు. చిట్టగాంగ్‌లోని యూరోపియన్ క్లబ్ పై దాడి చేసే సమయంలో నిఘా వర్గాలకు దొరకడంతో ఆమె అరెస్టయ్యారన్నారు. బెంగాల్ కరువు సమయంలో, విభజన సమయంలో ఒక కార్యకర్తగా విశేష సేవలు అందించారని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

అయోధ్యారామపురంలోని 24వ వార్డులో నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ మరుగుదొడ్లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ జె.రామారావుకు వార్డు ప్రజలు గురువారం వినతిపత్రం అందజేశారు. గురువారం వార్డు కౌన్సిలర్ బలుసు శ్రీనివాస ఆధ్వర్యంలో వార్డుకు చెందిన పలువురు ప్రజలు కమిషనర్‌ను కలిశారు. వార్డులో నివాసాల మధ్య గతంలో నిర్మించిన పబ్లిక్ మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉన్నాయన్నారు. రాత్రి సమయాల్లో అవి అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయన్నారు. మరుగుదొడ్లు నుంచి విపరీతమైన దుర్గంధం వెదజల్లుతుండటంతో పరిసర ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని కమిషనర్‌కు వివరించారు.

గాడిమొగ పిహెచ్‌సి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

గాడిమొగ పిహెచ్‌సి అభివృద్ధికి ఎంపిఎల్ సతీష్ కుమార్, ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేయనున్నట్లు ఎంపిపి రాయుడు సునీత గంగాధర్ అన్నారు. గురువారం గాడిమొగ పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశంలో సునీత మాట్లాడారు. ప్రస్తుత సీజనల్ వ్యాధులపై వైద్యులు దృష్టి సారించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. వైద్యాధికారి మాధవి భార్గవి, ఆసుపత్రి సూపర్‌వైజర్ ఇబ్రహీం మాట్లాడారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, రాయుడు గంగాధర్, గాడిమొగ సర్పంచ్ కామాడి గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల కోసమే 'జగనన్న విదేశీ విద్యా దీవెన'

ప్రజాశక్తి-అమలాపురం

ప్రపంచ గాంచిన విదేశీ విశ్వవిద్యాలయాలలో ఉన్నత చదువుల కొరకు సీట్లు పొంది ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంతో మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం సిఎం జగన్ జగనన్న విదేశీ విద్యా దీవెన రెండో విడత నిధులను విద్యార్థిని విద్యార్థులకు బటన్ నొక్కిజమ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, పి.గన్నవరం ఎంఎల్ఎ కె.చిట్టిబాబు, హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాలమునికుమారి తదితరులు జగనన్న విదేశీ విద్యా దీవెన కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో వీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత చదువులపై ఆసక్తి ఉన్న విద్యార్థులను అంత ర్జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్ది చదువుల్లో నాణ్యత పెంపొందించి ప్రపంచంతో పోటీ పడేలా ఈ పథకం ద్వారా సదవకాశాన్ని కల్పించిందన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇద్దరు విద్యార్థు లు విదేశీ విద్యా దీవెన పథకానికి అర్హత సాధించారన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వి.జ్యోతిలక్ష్మి దేవి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ టి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు: మంత్రి వేణు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ ఇంటి వద్దకే అందజేస్తున్నామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. గురువారం వెంకటాయ పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్న ఈ కార్యక్రమంతో పౌరులు తమకు కావలసిన ధృవపత్రాలను ఇంటివద్దే అందుకుంటు న్నారని 11 రకాల సేవలు తక్షణం అవసరమైన వారు జగనన్న సురక్ష కార్యక్రమంలో పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో రామచంద్రపురం మండల ఎంపిపి అంబటి భవాని, జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నిడి వెంకటేశ్వరరావు, ఎపి ఇండస్ట్రియల్ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, వెంకటా యపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమార్, ఎంపిడిఒ సలత్ రాజు, వైస్ ఎంపిపి నరాల రాజ్యలక్ష్మి స్థానిక ప్రజాప్రతి నిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఓగూరికి మంత్రి విశ్వరూప్ అభినందన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షునిగా నియమితులైన గోపవరానికి చెందిన పార్టీ నాయకుడు ఓగూరి విజయ్ కుమార్‌ను గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఆయన తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్‌లు అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సచివాలయాల మండల కన్వీనర్ కోటం లోవరాజు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్‌లో పదవి స్వీకరించలేదు: జగన్నాథ వర్మ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ఎటువంటి పదవిని స్వీకరించలేదని పట్టణంలోని ఆలోస్ ఫ్యాక్టరీ అధినేత అద్దూరి జగన్నాథ వర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సామాన్ కామర్స్ గౌరవాధ్యక్షునిగా ఆయనను ఎన్నుకున్నా ఆ పదవిని తాను స్వీకరించలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ చోట్ల ఉన్నానని చాంబర్ ఆఫ్ కామర్స్ విడుదల చేస్తున్న ప్రకటనల్లో ఆరోపణల విషయంలో ఏ విధంగానూ స్పందించలేదని దీనిని గమనించాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

ఐటీఐ జర్మనీ దేశంలో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థి సిడిగం హేమంత్ అశ్విన్ ఆకాష్ ఈ నెల 16వ తేదీన అదృశ్యమయ్యాడు. అయితే జర్మనీ దేశంలో జరిగిన దర్యాప్తులో కుమారుడు మరణించినట్లు సమాచారం ఆలమూరు పిఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న సిడిగం సత్యనారాయణ (నాయుడు)కు తెలిసింది. ఈ వార్తతో కలత చెందుతున్న ఆయనను గురువారం కొత్తపేట నియోజక వర్గ జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ జనసైనికులతో కలసి ఓదార్చారు. ఈ సందర్భంగా హెచ్‌సి నాయుడు తన కుమారుడు మతిపై వివరాలు తెలిపారు. హెచ్‌సి పరామర్శించిన వారిలో జనసేన నేతలు తాళ్ల డేవిడ్, మహాలక్ష్మి బాబులు, చల్లా బాబి, చల్లా వెంకటేశ్వరరావు, సిరిగిరెడ్డి పట్టాభి, కట్ట రాజు, వాస్ మోహన్, తదితరులు ఉన్నారు.

'దిశ' పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం భాష్యం పాఠశాల నందు దిశ డిఎస్పి మురళీమోహన్ ఆధ్వర్యంలో దిశ చట్టం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కనకదుర్గ, సిబ్బంది, దిశ యాప్ అవగాహన సదస్సు తదితర విషయాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాష్యం పాఠశాల జోనల్ ప్రిన్సిపల్ వల్లూరు గోవిందరాజులు, స్థానిక ప్రిన్సిపల్ పార్వతి, ఛాన్స్ ప్రిన్సిపల్ జి.శాంతి, దిశ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

సిఎఎ-23 బిల్లు రద్దుకు డిమాండ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ (సవరణ) బిల్లు-2023పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదిక సన్నకారు మత్స్య కారులను పరిగణ లోకి తీసుకోకుండా రూపొందించారని, దీనిని వెంటనే రద్దు చేయాలని నేషనల్ ప్లాట్ ఫారం ఫర్ స్మాల్ స్కేల్ ఫిష్ వర్కర్స్ సౌత్ ఇండియా రాష్ట్ర నాయకులు దోమ ఆదినారాయణ డిమాండ్ చేశారు. సాంప్రదాయ సన్నకారు మత్స్య కారుల జాతీయ వేదిక తరుపున తీవ్రంగా ఈ బిల్లును వ్యతిరేకిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంటరీ నివేదిక పర్యావరణానికి హానికరం కలిగించేలా వున్న సిఎఎ-2023(సవరణ) బిల్లుని ఆమోదించేలా ఉండటమే కాకుండా, సన్నకారు మత్స్య కారుల జీవనోపాధి, పర్యావరణ, సముద్రాలు, సమాజానికి మంచి నీటి కొరత వంటి వాటిపై తీవ్రంగా ప్రభావితం చేసి పూర్తిగా నష్టం కలిగించేలా వున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నివేదిక (కోస్టల్ రెగులేషన్ జోన్) మండలాల పరిధి దాటి ప్రాదేశిక జలాల వరకు అన్ని రకాల ఆక్వా సాగుతో పాటు తీవ్రమైన రోయ్యలు సాగు వాటి సంబంధ ఆ పర్యవసానాల పరిరక్షణ విస్తరించేందుకు మార్గం సుగమం చేసే విధంగా ఉన్నదని వివరించారు. ఈ బిల్లును వెనక్కు తీసుకోవాలని సన్నకారు మత్స్యకారుల సంఘం డిమాండ్ చేసింది.

'మహాసభ' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-అయినవిల్లి

తొత్తరమూడిలో హలో మాదిగ చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని పి. గన్నవరం నియోజకవర్గం(యంఆర్‌పిఎస్) మహాజన సోషలిస్టు పార్టీ ఇంచార్జ్ నేదునూరి వెంకట్రావు నాని అన్నారు. ఆయన గురువారం మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ఎ,బి,సి,డి వర్గీకరణ రిజర్వేషన్ కోసం కేంద్రం ఈ పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్‌తో ఆగస్టు ఐదో తేదీ హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నారు. ఆగస్టు రెండో వారంలో జరిగేటట్లు ఐదు రంగ సభలో ప్రతి మాదిగ పాల్గొని విజయవంతం చేయాల న్నారు. కార్యక్రమంలో మండల మహాజన సోషలిస్టు పార్టీ ప్రెసిడెంట్ కొళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.